# ఎలా..?

# చదవాలి.?
# రాయాలి.?
# మాట్లాడాలి.?







- రామ్ నరేష్ బిర్లంగి

విద్యార్థులు మరియు ఉద్యోగార్థుల లక్ష్యసిద్ధికి మార్గదర్శి



# ఎలా చదవాలి.?

బాగా చదవాలి. కష్టపడి చదవాలి. ఇష్టపడి చదవాలి. ఇంకా బాగా చదవాలి. ప్రక్క విద్యార్థి కంటే బాగా చదవాలి. తరగతిలో మొదటి ర్యాంకు రావాలి! ఈ మధ్యకాలంలో తల్లిదండ్రుల నోళ్లలో ఎక్కువగా వినిపిస్తున్న వాక్యాలివి.

రోజురోజుకీ పోటీ పెరుగుతున్న ఈ ప్రపంచంలో విద్యార్థులు, యువత అత్యంత ఒత్తిడికి గురవుతున్నారు. తల్లిదండ్రులు మరింత ఒత్తిడిని పెంచి, పిల్లల్ని మరియు ఉద్యోగార్థులను మానసిక ఆందోళనకు గురి చేస్తున్నారు. ఎక్కువమంది తల్లిదండ్రులు, గురువులు, పెద్దలు, వక్తలు, విషయ నిపుణులు బాగా చదవాలి అని విద్యార్థులను ఒత్తిడికి పదే పదే గురి చేస్తారు. కానీ ఏ విధంగా చదవాలి? అని మాత్రం చెప్పరు. ఎలా చదివితే ఎక్కువ కాలం గుర్తుంటుంది? కొత్త విషయాలను లేదా పరిజ్ఞానాన్ని ఎలా చదవడం ప్రారంభించాలి? ఏ విధంగా అవగాహన చేసుకోవాలి? ఎలా ఆకళింపు చేసుకోవాలి? ఏయే పద్ధతులలో చదవాలి? ఎలా గుర్తుంచుకోవాలి? ఎలా విశ్లేషించుకోవాలి? అనే విషయాలపై ఎక్కువ దృష్టి పెట్టరు.

ఏదైనా ఒక విషయాన్ని విద్యార్థులకు లేదా యువతకు చెప్పేటప్పుడు ఎలా చేయాలో కూడా చెప్పడం అవసరం. అప్పటికీ అర్థం చేసుకోని పక్షంలో, విద్యార్థి ఎక్కడ, ఎందుకు ఇబ్బంది పడుతున్నాడు అన్నది గుర్తించాలి. సమస్యకు తగిన పరిష్కారాన్ని సూచించడం ద్వారా విద్యార్థి త్వరితగతిన విషయాన్ని అర్థం చేసుకోగలడు.

**రామ్‌నరేష్ బిర్లంగి**

# చదవడంలో ఇబ్బందులను అధిగమించేది ఎలా?

చదివిన విషయాన్ని అర్థం చేసుకోడానికి భాషపై పట్టు తప్పనిసరి. భాషపై పట్టులేని కొందరు విద్యార్థులు లేదా ఉద్యోగార్థులు ఆయా విషయాలను అర్థం చేసుకోవడంలో ఇబ్బంది పడుతూ ఉంటారు. తెలుగు మాధ్యమ విద్యార్థులు ఆంగ్లభాషా పుస్తకాలను చదివేటప్పుడు, ఆ భాషపై పట్టులేక అర్థం చేసుకోవడానికి ఇబ్బంది పడతారు. అయితే కొంతమంది విద్యార్థులు మాతృభాషా విషయంలోనూ అర్థంకాక సతమతం కావడం గమనిస్తూ ఉంటాం. అందుచే 'మాతృభాష' పైన పరిపూర్ణ పట్టు సాధించడానికి కృషి చేయాలి. అదేవిధంగా తెలుగు మాధ్యమ విద్యార్థులు ఆంగ్లభాషా పరిజ్ఞానాన్ని 'సాధన' ద్వారా పట్టు సాదించే ప్రయత్నం చేయాలి. **ఇంగ్లీషు డిక్షనరీని ఎల్లప్పుడూ తమ వద్ద ఉంచుకొని అర్థం తెలియని పదాల అర్థాలను ఎప్పటికప్పుడు డిక్షనరీ (నిఘంటువు) ద్వారా తెలుసుకోవాలి. దీనితోపాటు ఆంగ్లభాషా పత్రికలను, పుస్తకాలను చదవడం, చర్చలు వింటూ ఉండటం, ఆంగ్లభాషలో మాట్లాడుతూ, ఆంగ్లభాష పదసంపదను పెంచుకోవాలి.** తద్వారా ఆంగ్లభాషపై పట్టు పెంచుకోవచ్చు. మాతృభాషను ప్రేమిస్తూనే ఆంగ్లభాషపై పట్టు సాధించడం నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ఎంతైనా అవసరం. మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా అవసరం. అందుచే ఆంగ్లభాషపై, ముఖ్యంగా తెలుగు మాధ్యమ విద్యార్థులు / ఉద్యోగార్థులు పట్టు సాధించాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పవచ్చును.

భాషపై పట్టు లేకపోతే ప్రాధమిక అంశాలు విద్యార్థికి సరిగా అర్థం కావు. తరువాత కాలంలో ముఖ్యాంశాలు చదవటం కష్టతరం అవుతుంది. విద్యార్థికి ఆయా అంశాలపై ఆసక్తి తగ్గుతుంది. చివరికి పరీక్షలలో విఫలమవుతూ ఉంటారు. ఇక్కడ గమనించాల్సిన ముఖ్యాంశం, తెలివైన విద్యార్థులు కూడా ఆయా అంశాలు అర్థం కాక, చదవటానికి ఆసక్తి చూపించరు. వీరు కూడా పరీక్షలలో వెనుకబడిపోతారు. అందుచే గురువులు మరియు తల్లిదండ్రులు, విద్యార్థి చదవడానికి నిరాసక్తి ఎందుకు చూపిస్తున్నారో త్వరితగతిన అర్థం చేసుకోవడానికి ప్రయత్నించి సరియైన సమయంలో సరిదిద్దడం ద్వారా తెలివైన విద్యార్థులు వెనుకబడే అవకాశం ఉండదు.



# రాయడం ఎలా..?

ఏ విద్యార్థికైనా, ఉద్యోగార్థికైనా చదవడం ఒక ఎత్తైతే, రాయడం ఒక ఎత్తు. ఒకసారి రాస్తే అది పదిసార్లు చదివినదానితో సమానమని అందరికీ తెలిసినదే. చదివిన విషయాల్ని రాయడం ద్వారా మెదడులో ఒక క్రమబద్ధంగా అన్ని విషయాలు నిక్షిప్త మవుతాయి. అందుకే నీ రాత నీ తలరాతనే మారుస్తుందని అంటారు. రాసేటప్పుడు 'మనసు' రాయాల్సిన విషయాలపైనే కేంద్రీకృతమవుతుంది. ఇతర విషయాల జోలికి పోదు, పోలేదు. రాతకి అంత శక్తి ఉంది. "యతో హస్తః తతో దృష్టిః" అంటారు. అంటే చేతితో రాస్తేనే దృష్టి అక్కడ నిలుస్తుంది. దృష్టి ఎక్కడ కేంద్రీకృతమైతే అక్కడ 'మనస్సు' నిమగ్నం అవుతుంది. చివరిగా "యతో హస్తః తతోగతిః" అంటారు. అనగా, నీ చేతిరాత, నీ గతిని (destiny) మారుస్తుంది అని అర్థం.

రాయడం ఒక 'కళ'. రాయడం ద్వారా ఎక్కువ కాలం గుర్తుండడమే కాక, ఆలోచనా ధోరణిలో మెరుగైన మార్పు వస్తుందనడంలో సందేహం లేదు. విభిన్నమైన కోణాలలో ఒక అంశాన్ని ఆలోచించే శక్తి కూడా పెరుగుతుంది. అందంగా, అర్థమయ్యేలా అర్థవంతంగా రాయడం, సరియైన పదాలు, అందమైన పదబంధాలు, వాక్యాలు, పేరాగ్రాఫులు వంటివెన్నో అంశాలు రాయడంలో ముడిపడి ఉన్నాయి. అంతేకాక ప్రశ్నకు తగిన సమాధానం రాయడం, పరిచయం, విషయం, ముగింపు వంటి ఎంతో ఆలోచనతో కూడిన వ్యాసాలను రాయడం సాధనతో కూడిన గొప్ప 'నైపుణ్యం'గా అభివర్ణించవచ్చును.



## రాయడంలో ఇబ్బందులను అధిగమించడం ఎలా?

ఎక్కువమంది విద్యార్థులు చదవడానికి ప్రాధాన్యత ఇస్తారు, కానీ రాయడానికి తగిన ప్రాధాన్యతను ఇవ్వరు. అతి తక్కువ మంది మాత్రమే చదవడానికి, రాయడానికి సమ ప్రాధాన్యతను ఇస్తారు. పలుమార్లు చదవడం కన్నా ఒకసారి రాయడం మిన్న అని చెప్పవచ్చు. చదివిన విషయాలను రాయడం వలన, మెదడు అన్ని అంశాలను ఒక క్రమపద్ధతిలో ఎక్కువకాలం గుర్తుండేలా చేస్తుంది. చదివిన విషయాలను రాయడం వలన, పరీక్షలో ప్రశ్నలకు సమాధానాలను మెదడు త్వరితగతిన స్పందిస్తుంది.

రాయడానికి ఇంత ప్రాధాన్యత ఉన్నా ఎక్కువ మంది విద్యార్థులు తగిన ప్రాధాన్యతను ఇవ్వకపోవడానికి ప్రధాన కారణం 'బద్ధకమే'!

'బద్ధకం' ఒక విద్యార్థి భవిష్యత్తుకు ప్రధాన అడ్డంకిగా మారుతుంది. బద్ధకం గల విద్యార్థులు, బృంద చర్చల ద్వారాగాని, చదివిన విషయాన్ని ఇతరులకు చెప్పడం ద్వారా అధిగమించవచ్చును. ఒంటరిగా చదవడం, రాయడం కంటే బృందాలుగా లేదా సమూహాలు (ముగ్గురు లేదా నలుగురు)గా చదవడం లేదా రాయడం వలన బద్ధకాన్ని తరిమికొట్టవచ్చును.



# మాట్లాడటం ఎలా..?

సకల చరాచర జీవులలో మాట్లాడగలిగే జీవి మానవుడు ఒక్కడే! మాట్లాడగలగడం దేవుడు ఇచ్చిన అపురూప వరం. భావ వ్యక్తీకరణ మాటల ద్వారా మాత్రమే సుస్పష్టము అన్నది నిస్సందేహం. మాటకి ఎంతో ప్రాధాన్యముంది. మంచికైనా, చెడుకైనా, పురోగతికైనా, తిరోగతికైనా ఇంకా చెప్పాలంటే దైనందిన జీవితానికి మాటయే మూలాధారం. స్పష్టంగా, మధురంగా ఇతరులు అర్థం చేసుకునేలా సరైన పదాలు, పద బంధాలతో మాట్లాడగలగడం విశేషమైన 'కళ'.

వ్యక్తులను లేదా జన సమూహాలను లేదా ప్రజలను రంజింపచేస్తూ, కట్టిపడేసాలా, ఆసక్తికరంగా మాట్లాడటం లేదా ప్రసంగించడం గొప్ప 'వక్త'కి గల లక్షణమని చెప్పవచ్చును.

గొప్ప వక్తలు అందరూ కాలేకపోవచ్చు, కానీ స్పష్టంగా సూటిగా, సరళంగా చెప్పాల్సిన విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా చెప్పగలగడం నేటి విద్యార్థి లేదా ఉద్యోగార్థికి చాలా అవసరం. నేటి యువత లేదా విద్యార్థులు మంచి ఉద్యోగాలను పొందాలన్నా లేదా చేస్తున్న ఉద్యోగంలో రాణించాలన్నా 'భావ వ్యక్తీకరణ' చాలా ముఖ్యం.

**వాక్ భూషణం భూషణం:**



# సాధనే విజయ సారధి

'శ్రమ' నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుంది అంటారు. 'సాధన' కూడా 'శ్రమ'లో ఒక భాగమే! అసాధ్యాన్ని సుసాధ్యం చేసేది 'సాధన' మాత్రమే!

"Practice makes man perfect" సాధన ద్వారా మనిషి పరిపూర్ణత్వం పొందుతాడు. అమెరికా నటుడు మరియు 'మార్షల్ ఆర్ట్స్' మాస్టర్ "బ్రూస్ లీ" 'సాధన' గూర్చి ఇలా అంటారు.

"I am not bothered of a fighter who knows thousand kicks, But I am afraid of a fighter who has practised one kick thousand times"

"వెయ్యి రకాల 'కిక్స్' తెలిసినవాడికి నేనెప్పుడు భయపడలేదు. కానీ, ఒకరకమైన 'కిక్'ను వెయ్యిసార్లు సాధన చేసిన యోధుడిని చూస్తే నాకు భయం అన్న "బ్రూస్ లీ" మాటలు అక్షర సత్యం.

'శ్రమ' లేదా కృషికి మరియు విజయానికి వారధి 'సాధన'. ఒక వ్యక్తి సైకిల్ లేదా కారును సునాయాసంగా తొక్కాలంటే 'శ్రమ'తో ఏవిధంగా తొక్కాలో నేర్చుకోవచ్చును. కానీ మరల మరల తొక్కడం వలన 'క్రమం' తప్పకుండా 'సాధన' చేయడం ద్వారా అలవోకగా తొక్కడం అలవాటవుతుంది. 'చదవడం' 'రాయడం' మరియు మాట్లాడటంలో కూడా పరిపూర్ణత్వం (Perfection) పొందాలన్నా 'సాధనే' కీలకమని చెప్పక తప్పదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Yela**

* * *